News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :78 | ఖమ్మం | సోమవారం, మే 5, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కన్నుమూత

### 2022 నుంచి తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో సేవలు

### అనారోగ్యంతో తుది శ్వాస



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని (59) ఆదివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై న్యాయమూర్తులు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె అంత్యక్రియలు సోమవారం రాయదుర్గంలోని మహాప్రస్థానంలో జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. జస్టిస్ ప్రియదర్శిని విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండేవారని, కేసులను లోతుగా పరిశీలించి తీర్పులు వెలువరించేవారని పలువురు న్యాయవాదులు గుర్తుచేసుకున్నారు. జిల్లా కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా ఎదిగి న్యాయసేవల రంగంలో ఆమె చేసిన కృషిని తెలంగాణ న్యాయమూర్తుల సంఘం కొనియాడింది.
సాహిత్యాభిలాషి..

వివరాలు 2లో..



# కృష్ణా జలాలపై పునఃసమీక్ష రాష్ట్ర ప్రభుత్వ విజయమే

## నల్గొండ జిల్లాలో రూ.1500 కోట్లతో రోడ్ల నిర్మాణం: కోమటిరెడ్డి
## ఉమ్మడి నల్గొండ జిల్లా నీటి పారుదల, పౌరసరఫరాల శాఖలపై సమీక్ష


- మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ఎస్సెల్బీసీ ప్రాజెక్టు పూర్తి, కందమల్ల పునఃప్రారంభంపై హామీ
- గత ప్రభుత్వం కాళేశ్వరంపైనే దృష్టి పెట్టిందన్న ఉత్తమ్
- దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించారని విమర్శ

కృష్ణా జలాల పంపిణీపై ట్రైబ్యునల్ పునఃసమీక్ష చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా సాగునీటి, పౌరసరఫరాల శాఖ పనులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. "గత భారాస ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. గత పదేళ్లలో 811 టీఎంసీల కృష్ణాజలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, రాష్ట్రానికి 299 టీఎంసీల పంపిణీకి గత భారాస ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఒప్పుకొంది. ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైన నీటిపారుదల శాఖను బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం 1,100 మంది ఇంజినీర్లు, 1,800 మంది లస్కర్లను నియమించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై దృష్టి సారించిన భారాస దక్షిణ తెలంగాణకు అన్యాయం చేసింది.

వివరాలు 2లో..

## నేడు రాష్ట్రంలో నితిన్ గడ్కరీ పర్యటన

### బీహెచ్ఈఎల్, అంబర్‌పేట ఫ్లైఓవర్లు, పలు జాతీయ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు



కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం రాష్ట్రంలో పర్యటించనున్నారు. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర రహదారులు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి పలు జాతీయ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 10.15 గంటలకు కుమురం భీం జిల్లాలోని కాగజ్‌నగర్‌కు గడ్కరీ చేరుకుంటారు. రూ.3,694.42 కోట్లతో రూ.115.39 కిలోమీటర్ల మేర నిర్మించిన ఐదు జాతీయ రహదారులను అక్కడి నుంచి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3.30 వరకు హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వనాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటలకు బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. 5.30 గంటలకు అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను

వివరాలు 2లో..

## 60 చదరపు గజాల్లో కడితేనే ఇందిరమ్మ ఇండ్లకు బిల్లు



ఇందిరమ్మ ఇండ్లు 60 చదరపు గజాల్లో కడితేనే బిల్లు మంజూరవుతుందన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఇల్లు మంజూరైన నెలలోపే నిర్మాణం ప్రారంభించా లన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ పై రివ్యూ నిర్వహించారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.ఈ సందర్బంగా మాట్లాడిన ఆయన..ఇందిరమ్మ ఇళ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎంపిక చేయాలని ఆదేశించారు. డబుల్ వెరిఫికేషన్ చేసిన తర్వాతే ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులను ఎంపిక చేస్తామన్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఇల్లు మంజూరు చేయబోమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల పాలయ్యిందన్నారు వివేక్ వెంకటస్వామి. కేసీఆర్ రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని ఫైర్ అయ్యారు. చెన్నూర్ మండలంలోని సోమనపల్లి లో రూ. 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు ఎమ్మెల్యే వివేక్.



# గాలివాన బీభత్సం

- పిడుగులు పడి ఏడుగురు, చెట్టు కూలి ఒకరు మృతి
- విరిగిపడిన చెట్లు, విద్యుత్తు స్తంభాలు
- తడిసిన ధాన్యం.. నిండా మునిగిన అన్నదాత
- లారీలు రాక.. తరలించలేక అవస్థలు
- ఉద్యాన పంటలకు భారీనష్టం




: తెల్లారడమే ఆలస్యం.. ఉరుములు, పిడుగుల మోత.. ఆపై గంటకు 60 నుంచి 80 కి.మీ.కు పైగా వేగంతో ఈదురు గాలులు.. వీటితోపాటే భారీ వర్షం.. ఆదివారం ఉదయం మొదలై రాత్రి వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బీభత్స వాతావరణం నెలకొంది. గాలుల తీవ్రతకు భారీవృక్షాలు విరిగిపడ్డాయి. విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. వ్యవసాయ, ఉద్యాన పంటలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. సుమారు 50వేలకు పైగా ఎకరాల్లో వరి పంట దెబ్బతిని ఉంటుందని అంచనా. కోతకొచ్చిన వరి నేలవాలింది. ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిచిపోయింది. ఈదురుగాలుల ధాటికి వేల ఎకరాల్లో అరటి, బొప్పాయి తోటలు నేలకరిచాయి. మొక్కజొన్న రైతులూ నిండా మునిగారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పిడుగులు పడి ఏడుగురు, చెట్టు కూలి ఒకరు మరణించారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 7 గంటల మధ్య అత్యధికంగా కాకినాడ

వివరాలు 2లో..

## మీరు కోరుకున్నది జరుగుతుంది

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భరోసా

- ప్రజలు కోరుకునేది ప్రధాని మోదీ నాయకత్వంలో జరుగుతుంది: రాజ్‌నాథ్ సింగ్
- భారత్‌పై దుష్ట దృష్టి సారించేవారికి గట్టిగా బుద్ధి చెప్పడం తన బాధ్యత అని వెల్లడి
- సరిహద్దు రక్షణకు సైన్యంతో కలిసి పనిచేస్తానని స్పష్టీకరణ
- పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో రక్షణ మంత్రి కీలక వ్యాఖ్యలు
- దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే స్పందన ఉంటుందని పరోక్ష సూచన



వివరాలు 2లో..

## ప్రధాని మోదీతో సమావేశమైన ఎయిర్ చీఫ్ మార్షల్

- ప్రధానితో భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ
- ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో సమావేశం
- ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం

ప్రధాని నరేంద్ర మోదీతో భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో

వివరాలు 2లో..



## ఏకంగా 15 గంటల పాటు ప్రెస్ మీట్... మాల్దీవుల అధ్యక్షుడి ప్రపంచ రికార్డ్

- శనివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ముయిజ్జు ప్రెస్ మీట్
- గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేరిట రికార్డు
- 2019లో 14 గంటల పాటు విలేకరులతో సమావేశమైన జెలెన్ స్కీ
- ఇప్పుడా రికార్డును బ ద్దలు కొట్టిన మాల్దీవుల అధ్యక్షుడు

ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ విలేకరుల సమావేశం నిర్వహించిన దేశాధినేతగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు సరికొత్త రికార్డు సృష్టించారు. శనివారం జరిగిన ఈ మారథాన్ సమావేశం దాదాపు 15 గంటల పాటు నిర్విరామంగా కొనసాగింది.

వివరాలు 2లో..



## పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చింది

- పరీక్షల ఆలస్యంపై హరీశ్‌రావు ఆవేదన
- పరీక్షల జాప్యంతో విద్యార్థులకు అర్హత నష్టం జరుగుతోందని ఆందోళన
- ప్రభుత్వ వైఖరి విద్యార్థులకు శాపంగా మారిందని విమర్శ

రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు.పరీక్షలు సకాలంలో జరగకపోవడం వల్ల చివరి సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పీజీసెట్, లాసెట్ వంటి ప్రవేశ పరీక్షలతో పాటు ఇతర పోటీ పరీక్షలు రాసేందుకు వారు అర్హత కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు

వివరాలు 2లో..



వివరాలు 2లో..

# హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కన్నుమూత

**- మొదటి పేజి తరువాయి**

జస్టిస్ గిరిజా ప్రియదర్శినికి పుస్తకాలు చదవడం, కథలు రాయడం ఇష్టమైన పని. అనారోగ్యంతో ఇంట్లో ఉన్నప్పుడు కూడా అనేక కథలు రాశారు. మహిళల్లో స్ఫూర్తిని నింపేలా కథలుండేవని, శాస్త్రీయ నృత్యం, సంగీతంలోనూ ఆమెకు ప్రవేశం ఉందని సన్నిహితులు, బంధువులు తెలిపారు.

ఏపీలోని విశాఖపట్నానికి చెందిన జస్టిస్ మాటూరి గిరిజా ప్రియదర్శిని తండ్రి అప్పారావు వాణిజ్యపన్నులశాఖ అధికారిగా పనిచేశారు. తల్లి నాగరత్నం గృహిణి. ఇంటర్ పూర్తికాగానే డాక్టర్ కె.విజయ్‌కుమార్‌తో ఆమెకు వివాహం జరిగింది. భర్త విజయ్‌కుమార్ ఐఐటీలో ఎంటెక్ పూర్తిచేసి వ్యాపార రంగంలో ఉన్నారు. వీరికి నిఖిల్, అఖిల్ కుమారులు. వివాహమైన తర్వాత ఆమె తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి సోషియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్‌సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీలు పొందారు. 1995లో విశాఖపట్నంలోని ఎన్.బి.ఎం. లా కాలేజీ నుంచి మూడేళ్ల న్యాయశాస్త్ర పట్టా అందుకున్నారు. 1997లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి లేబర్ అండ్ ఇండస్ట్రియల్ లాలో ఎల్.ఎల్.ఎం. పూర్తిచేశారు. ఆమె రాజ్యాంగచట్టంలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు.

1995 సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. న్యాయవాదిగా చేరిన తర్వాత, పి.ఉమాబాల కార్యాలయంలో దాదాపు ఏడేళ్లు పనిచేశారు. విశాఖపట్నంలో పదేళ్లకుపైగా క్రియాశీల న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. సివిల్, క్రిమినల్, కార్మికచట్టం, వైవాహిక సంబంధిత కేసులను ఆమె వాదించారు.

2008లో ఆమె అదనపు జిల్లాజడ్జిగా బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో పనిచేశారు.

2016 ఆగస్టు నుంచి 2018 డిసెంబరు వరకు ఒంగోలు ప్రిన్సిపల్ జడ్జిగా, 2019 జనవరి నుంచి 2020 అక్టోబరు వరకు ఆదిలాబాద్ ప్రిన్సిపల్ జిల్లాజడ్జిగా, తర్వాత 2022 మార్చి వరకు కరీంనగర్ ప్రిన్సిపల్ జిల్లాజడ్జిగా బాధ్యతలు నిర్వహించారు.

2022 మార్చి 24న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆమె ప్రిన్సిపల్ జిల్లాజడ్జిగా పనిచేసిన సమయంలో ప్రకాశం, ఆదిలాబాద్ న్యాయసేవల సంస్థలు వరుసగా మూడుసార్లు (2016-19) జాతీయ న్యాయసేవల సంస్థ నుంచి ఉత్తమ జిల్లా న్యాయసేవల సంస్థలుగా గుర్తింపు పొందాయి.

హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఆమె రాష్ట్ర లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా పనిచేశారు.

జస్టిస్ గిరిజా ప్రియదర్శిని భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్. చిత్రంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి తదితరులు

ప్రముఖుల నివాళులు..

మియాపూర్ హఫీజ్‌పేట్ వసంత్ సిటీలోని నివాసంలో ఆమె భౌతిక కాయాన్ని పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ తుకారాంజీ, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమలత, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి, న్యాయమూర్తి జస్టిస్ వేణుగోపాల్, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.లక్ష్మణ్, తెలంగాణ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గోవర్ధన్‌రెడ్డి, తెలంగాణ జడ్జీల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.మురళీమోహన్, పలువురు హైకోర్టు రిజిస్ట్రార్లు, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి, పలువురు న్యాయమూర్తులు ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

# గాలివాన బీభత్సం

**- మొదటి పేజి తరువాయి**

జిల్లా కాజులూరులో 100 మి.మీ, తాళ్లరేవు మండలం చొల్లంగిపేటలో 94.5, కరపలో 75.5, కాకినాడలో 66.75, అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో 65.5, తూర్పుగోదావరి జిల్లా పైడిమెట్టలో 65.5, ఏలూరు జిల్లా నిడమర్రు 65.25, ధర్మాజిగూడెంలో 64.75 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఉమ్మడి చిత్తూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఈదురుగాలులు, వర్షాల ప్రభావం అధికంగా ఉంది.

**విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద రైల్వే లోబ్రిడ్జి కింద ప్రవహిస్తున్న వర్షపు నీరు**

నిలిచిన విద్యుత్తు సరఫరా: ఆదివారం ఉదయాన్నే విజయవాడలో ఆకాశం మేఘావృతమైంది. కొద్దిసేపటికే ఈదురుగాలులు, వర్షం మొదలయ్యాయి. గంటన్నరపాటు బీభత్సం సృష్టించాయి. నగరంలో పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. చిట్టినగర్, మొగల్రాజపురం, పటమట తదితర ప్రాంతాల్లో భారీ ఎత్తున నీరు చేరింది. ఆర్టీసీ బస్టాండు వంతెన వద్ద నడుములోతు నీరు నిలిచింది. పెనమలూరు, ఉయ్యూరులోని పలు కాలనీల్లో విద్యుత్తు తీగలు తెగి సరఫరా నిలిచింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం రంగబయలు పంచాయతీ చంపాపుట్‌లో పాఠశాల కప్పు ఎగిరిపోయింది.

తిరుపతి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఈదురుగాలుల ధాటికి విద్యుత్తు సరఫరా నిలిపేశారు. పెద్దకాపు వీధిలో భారీవృక్షం విరిగిపడటంతో వాహనాలు దెబ్బతిన్నాయి. మధురానగర్‌లో డ్రైనేజీలు పొంగాయి. చిత్తూరు నగరంలో భారీ వర్షం కురిసింది. బాపట్ల జిల్లా నిజాంపట్నం, చీరాల, బాపట్ల, రేపల్లె, చినగంజాంలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వందల స్తంభాలు పడిపోయాయి.

**వరి రైతుకు.. మిగిలింది కన్నీరే!**

ఉమ్మడి కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ధాన్యం రైతులకు కన్నీరే మిగిలింది. వర్షాల కురుస్తాయని విపత్తులశాఖ ప్రకటించినా.. స్థానిక అధికారులు ఏర్పాట్లు చేయలేదు. సమయానికి కొనుగోళ్లు చేయలేదని రైతులు వాపోయారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వరి రైతుకు తీరని నష్టం జరిగింది. 95వేల టన్నుల ధాన్యం తడిసినట్లు అధికారులు ప్రాథమిక అంచనా. ఉమ్మడి కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో అరటి, బొప్పాయి, మామిడి రైతులు నష్టపోయారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొక్కజొన్నకు నష్టం వాటిల్లింది. పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలోని అరటికి తీవ్ర నష్టం జరిగింది.

**పిడుగుపాటుతో..**

తిరుపతి జిల్లాలో పిడుగుపాటుకు ముగ్గురు మరణించారు. నాయుడుపేట మండలం వద్దిగుంట కండ్రిగలో రైతు భాస్కర్(52), ఓజిలి మండలం గొల్లపాలెంలో కార్తీక్(11), చిల్లకూరు మండలం కాకువారిపాలెంలో మునీంద్ర(30) మరణించారు.

ప్రకాశం జిల్లా ఈదుమూడికి చెందిన గొర్రెల కాపరి నాగమల్లేశ్వరరావు(40), బాపట్ల జిల్లా చినగంజాంలో గేదెలు మేపుతున్న గడ్డం బ్రహ్మయ్య(50) పిడుగు పడటంతో మృతిచెందారు.

కృష్ణా జిల్లా శ్రీకాకుళం రేవు నుంచి ద్విచక్రవాహనంపై గాజులంక వెళ్తున్న సుప్రదీప్(23) పిడుగుపాటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు.

చెట్టు పడటంతో ఏలూరు జిల్లా ముసునూరు మండలం చెక్కపల్లిలో పదేళ్ల బాలుడు మామిడి బాలగోవిందు అక్కడికక్కడే మృతి చెందాడు. పిడుగుపాటుకు గురై మండవల్లి మండలం చింతపాడు శివారు దెయ్యంపాడులో రైతు సైదు గిరిబాబు(33) చనిపోయాడు.

తిరుపతిలోని సంస్కృతినగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేస్తూ.. జూనియర్ లైన్‌మెన్ విద్యుదాఘాతానికి గురయ్యారు.

**సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి**

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. తాజా పరిస్థితులపై విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్‌ని ఆరా తీశారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను ఆదివారం ఆమె అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అవసరమైన సహాయక చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు.

**రైతులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అచ్చెన్నాయుడు**

అకాల వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధకశాఖ అధికారులతో ఆదివారం ఆయన ఫోన్‌లో మాట్లాడారు. మామిడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## ఏకంగా 15 గంటల పాటు ప్రెస్ మీట్... మాల్దీవుల అధ్యక్షుడి ప్రపంచ రికార్డ్

**- మొదటి పేజి తరువాయి**

ఈ అరుదైన ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన నిలిచారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం, మధ్యలో ప్రార్థనల కోసం స్వల్ప విరామాలు మినహా ఏకధాటిగా సాగిందని అధ్యక్ష కార్యాలయ వర్గాలు తెలిపాయి. మొత్తం 14 గంటల 54 నిమిషాల పాటు అధ్యక్షుడు ముయిజ్జు విలేకరులతో మాట్లాడారని వారు పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సుదీర్ఘ సమయంలో ఎక్కువ భాగం అధ్యక్షుడు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారని అధికారిక వర్గాలు వివరించాయి. ఈ మారథాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌తో, గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ పేరిట ఉన్న రికార్డును ముయిజ్జు అధిగమించినట్లు మాల్దీవుల అధ్యక్ష కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. 2019 అక్టోబర్‌లో జెలెన్స్కీ ఏకంగా 14 గంటల పాటు విలేకరులతో సమావేశమై అప్పటి ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఇప్పుడు ముయిజ్జు ఆ రికార్డును తిరగరాశారు.

మాల్దీవుల అధ్యక్షులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించడం ఇదే మొదటిసారి కాదు. 2009లో అప్పటి అధ్యక్షుడు మొహమ్మద్ నషీద్, గ్లోబల్ వార్మింగ్ వల్ల సముద్ర మట్టాలు పెరిగి తమ దేశానికి పొంచి ఉన్న ముప్పును ప్రపంచానికి తెలియజేసేందుకు హిందూ మహాసముద్రం అడుగున మంత్రివర్గ సమావేశం నిర్వహించి సంచలనం సృష్టించారు. తాజాగా ముయిజ్జు సుదీర్ఘ ప్రెస్ మీట్‌తో మరోసారి మాల్దీవులు వార్తల్లో నిలిచాయి.

## మోదీ చేతుల మీదుగా అమరావతి పనుల పునఃప్రారంభానికి కారణం ఇదే: చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమ విజయం కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలు, నేతలందరినీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న ఈ సభ.. గతంలో జరిగిన అన్ని సభలను మించి విజయవంతమైందని, ఈ కార్యక్రమంతో దేశం, ప్రపంచం దృష్టి మరోసారి అమరావతిపై కేంద్రీకృతమైందని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీని పిలవడానికి కారణం ఇదేనని వెల్లడించారు. "అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమం చాలా బాగా జరిగింది. సభ విజయవంతానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలందరినీ అభినందిస్తున్నా. రాష్ట్రానికి గతంలో ప్రధాని నరేంద్రమోదీ వచ్చినప్పటికీ ఈసారి అన్నింటినీ మరిపించేలా ఈ సభ జరిగింది. రాజధాని పనుల పునఃప్రారంభం కార్యక్రమంతో దేశం, ప్రపంచం దృష్టి అమరావతిపై మళ్లింది. అమరావతి ఆవశ్యకతను తెలియజేసేందుకు, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రధాని చేతుల మీదుగా పునఃప్రారంభం చేశాం. వికసిత్ భారత్ 2047కు అమరావతి బలమైన పునాదిగా మారుతుందని ప్రధాని అన్నారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం ఇక ఇబ్బందులు లేకుండా ముందుకెళుతుంది. 5 కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవానికి అమరావతి ప్రతీక. యువతకు అవకాశాలు, ఉద్యోగాలు కల్పించే విశ్వనగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుంది. ఎన్నికల సమయంలో రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని ప్రధాని మోదీ, నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చాక గతి తప్పిన రాష్ట్రాన్ని గాడినపెట్టాం. పోలవరానికి నిధులు రాబట్టి 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. మూతబడే స్థితిలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి రూ.11,400 కోట్లు కేంద్రం నిధులు కేటాయించేలా చేసుకున్నాం. ఉత్తరాంధ్ర వాసుల కల అయిన రైల్వేజోన్ సాధించాం. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నాం. ప్రతినెలా 1వ తేదీనే పేదలకు పింఛను ఇస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. దీపం2 కింద కోటి మందికిపైగా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పాఠశాలల ప్రారంభానికి ముందే తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలకు రూ.15 వేలు అందిస్తాం.

కూటమి అధికారంలోకి వచ్చి జూన్ 12 నాటికి ఏడాది పూర్తవుతుంది. ప్రభుత్వం చేపడుతున్న కారక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అధికశాతం కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, కోపరేటివ్, ఏఎంసీ ఛైర్మన్‌ల నామినేటెడ్ పదవులను భర్తీ చేశాం. మిగిలినవి కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. సామాజిక న్యాయం పాటించి పదువులకు ఎంపిక చేస్తున్నాం. పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించుకుంటున్నాం. రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీలు మే 18 నాటికి పూర్తి చేయాలి. ఈ సారి మహానాడును కడపలో మే 27, 28, 29 తేదీల్లో నిర్వహించుకుంటున్నాం. మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీ పూర్తి చేస్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వం తీసుకున్న వారికి కార్డులు కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేయాలి.

## నేడు రాష్ట్రంలో నితిన్ గడ్కరీ పర్యటన

**- మొదటి పేజి తరువాయి**

ప్రారంభించి అక్కడి మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. రూ.173.14 కిలోమీటర్ల మేర రూ.2,628.43 కోట్లతో నిర్మించిన ఏడు జాతీయ రహదారులను ఈ సభ నుంచి కేంద్ర మంత్రులు ప్రారంభిస్తారు. వీటితో పాటు పలు కొత్త వంతెనల నిర్మాణం, రహదారుల విస్తరణకు శంకుస్థాపనలు చేస్తారు.

## మీరు కోరుకున్నది జరుగుతుంది

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మెజారిటీ ప్రజలు పాకిస్థాన్ పై ప్రతీకారం కోరుకుంటున్న తరుణంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు ఏది ఆకాంక్షిస్తున్నారో అది ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కచ్చితంగా జరుగుతుందని రాజ్‌నాథ్ సింగ్ భరోసా ఇచ్చారు.

భారత్ వైపు వక్ర దృష్టి సారించే వారికి సైన్యంతో కలిసి గట్టిగా బుద్ధి చెప్పడం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "రక్షణ మంత్రిగా, మన సైనికులతో కలిసి పనిచేస్తూ దేశ సరిహద్దులను కాపాడటం నా బాధ్యత. అలాగే, మన దేశం వైపు దుష్ట ఆలోచనలతో చూసే వారికి సాయుధ బలగాలతో కలిసి తగిన జవాబివ్వడం కూడా నా బాధ్యతే" అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పనితీరు, ఆయన దృఢ సంకల్పం, నిర్ణయాలు తీసుకునే విధానం ప్రజలందరికీ సుపరిచితమేనని, ప్రజల మనోభావాలకు అనుగుణంగానే చర్యలు ఉంటాయని ఆయన పరోక్షంగా సూచించారు. పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు సరిహద్దు ఆవలి నుంచి సంబంధాలున్నాయని భారత్ ఇప్పటికే ఆరోపించింది. ఈ నేపథ్యంలో పాకిస్థానీయులకు వీసాలు నిలిపివేయడం, సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం వంటి చర్యలను భారత్ చేపట్టింది. గత కొద్ది రోజులుగా నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ దళాలు అనేకసార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించగా, భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ప్రస్తుత పరిస్థితుల్లో రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలు, భవిష్యత్తులో భారత్ వైఖరి ఎలా ఉండబోతుందనే దానికి సంకేతంగా నిలుస్తున్నాయి.

## ప్రధాని మోదీతో సమావేశమైన ఎయిర్ చీఫ్ మార్షల్

**- మొదటి పేజి తరువాయి**

ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, ఉగ్రదాడి అనంతరం దాయాది దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి దిగ్బంధనం చేస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దీంతో భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాక్ వణికిపోతోంది. మరోవైపు, భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్‌తో భేటీ అయ్యారు. శనివారం నాడు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో కూడా మోదీ సమావేశమైన విషయం తెలిసిందే.

అలాగే ఉగ్రదాడి నేపథ్యంలోనే భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ కూడా జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో కేంద్రం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఇక శుక్రవారం నాడు యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది.

## పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చింది

**- మొదటి పేజి తరువాయి**

సంబంధించిన ఇంత కీలకమైన విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పరీక్షలను సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం సుమారు రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సిఉందని హరీశ్‌రావు ఆరోపించారు. నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. సరైన సమయంలో డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని అభ్యర్థించాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రభుత్వ పాలనా వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని ఆయన మండిపడ్డారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## కృష్ణా జలాలపై పునఃసమీక్ష రాష్ట్ర ప్రభుత్వ విజయమే

**- మొదటి పేజి తరువాయి**

ఆ ప్రాజెక్టుకు ఖర్చు చేసిన రూ.94 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల, ఎస్‌ఎల్‌బీసీ వంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవి. బడ్జెట్‌లో రూ.23 వేల కోట్లు కేటాయించి ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తి చేయనున్నాం. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకానికి రూ.1,800 కోట్లు కేటాయించాం. ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపట్టాం. గత వానాకాలం సీజన్‌లో రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరాల్లో 153.5 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రాగా.. ఈ యాసంగిలో 55 లక్షల ఎకరాల్లో 127 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగింది. ఇది దేశంలోనే అత్యధికం. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే 80శాతానికి పైగా పక్కదారి పట్టేవి. ప్రస్తుతం 3.10 కోట్ల మందికి రూ.13 వేల కోట్లతో సన్నబియ్యం అందిస్తుండటంతో పేదలు సద్వినియోగం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీని తక్షణమే చేపడతాం" అని ఉత్తమ్ తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో రూ.1,500 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నాం. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్ల నిర్మాణం జరుగుతోంది. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురి కాగా మా ప్రభుత్వం పూర్తి చేసింది" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శులు డీఎస్ చౌహాన్, రాహుల్‌బొజ్జా, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. అంతకు ముందు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ ఆవిష్కరించారు.

# విద్యార్థి సుహాస్ కి వాసుపల్లి ఐదు వేలు రూపాయలు సాయం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 04 : చదువుకోవాలన్న లక్ష్యం ఉండి .. స్తోమత లేని విద్యార్థులకు తన వంతు సాయంగా మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న ఆర్థిక సహకారం పట్ల పలువురు ప్రశంసలు అందిస్తున్నారు. నిర్విరామంగా అందిస్తున్న ఆర్థిక సాయంలో భాగంగా ఓ పేద విద్యార్థి పంపాన సుహాస్ ఫీజు నిమిత్తం ఆసీలమెట్ట కార్యాలయంలో రూ. 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆపదలో అడిగితే కానీ సాయం చేయని సమాజంలో తాను ఉన్నానంటూ దక్షిణ నియోజకవర్గం పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఆపద్బాంధవుడు వాసుపల్లి అని దక్షిణ వైసిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి మళ్లీ మంచి రోజులు వస్తాయని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించే అవకాశం ప్రజలు కల్పిస్తారని వెల్లడించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం చేతకాని పాలన ప్రజలకు అర్థమయిపోయింది అన్నారు. వైయస్ జగన్ అందించిన సంక్షేమ పాలనకు, కూటమి రాక్షస పాలనకు ఉన్న వ్యత్యాసం 10 నెలల కాలంలోనే తేటతెల్లమైపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా.. ప్రజలు సంతోషంగా ఉండాలన్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మళ్ళీ రావాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో 34 వ వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, మాజీ కార్పొరేటర్ మరియు విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ పద్మనాభం అమ్మాజీ,విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ గురజాపు రవి, 27 వ వార్డ్ వార్డ్ అధ్యక్షులు నీలపు సర్వేశ్వర రెడ్డి, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,33వ వార్డ్ అధ్యక్షులు ముత్త బత్తుల రమేష్,39 వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులు సువార్త రాజు, సౌత్ వైయస్సార్ టిఎన్టియుసి అధ్యక్షులు రాజుపాత్రుడు,సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సంస్కృత విభాగం అధ్యక్షులు సూర్య నాయుడు ఏరిన్నమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కృష్ణ కుమార్ రెడ్డి, కృష్ణంరాజు,సాగర్,మాస్టర్ రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల, మాజీ మంత్రి వనమా.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 04, కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, గురుదక్షిణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి వర్యులు వనమా వెంకటేశ్వరరావు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ చేకూరి కాశయ్య నిబద్ధత గల నిజాయితీ గల నాయకుడని, వారితో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషం అనిపించిందని వారి విగ్రహాన్ని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసేందుకు నా సహకారం ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అందరికీ సుపరిచితుడు చేకూరి కాశయ్యని, కొత్తగూడెం నడిబొడ్డులో చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కు మాజీ మంత్రి వనమా కృషి అమోఘమని, అధికారులు వద్దన్నా కూడా పట్టు పట్టి చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట కు వనమా ఈ స్థలాన్ని కేటాయించడం చాలా సంతోషమని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, గౌస్, హుస్సేన్, మజీద్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, బి. శీను, హైమత్ వినోద్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, దూడల కిరణ్, జానీ, అశోక్, నగేష్, వాసు మల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లికి వచ్చి బాలుడు మృతి

మే 04 ( సీ కే న్యూస్) చెగుంట: మేన మామ పెళ్లికి వచ్చి బాలుడు ఆర్వేస్టర్ కింద పడి మరణించిన ఘటన, చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో మేనమామ పెళ్లికి వచ్చి ఎనిమిది ఏండ్ల బాలుడు హార్వెస్టర్ కింద పడి మృతి చెందాడు చిన్న శంకరంపేట్ మండల్ శాలిపేట గ్రామానికి చెందిన.మాలే హర్షిత్.(8) తల్లిదండ్రులతో కలిసి మేనమామ పెళ్లి వేడుకలకు ఆరు రోజుల ముందు ఇబ్రహీంపూర్ కు వచ్చారు పెళ్లి వేడుకలు మూడు రోజుల క్రితం మూగయ్యగా మేనమామ ఇంట్లో ఉన్నాడు ఇవల్ల ఉదయం ఇంటిదగ్గర సి సి రోడ్డు మీద హార్వెస్టర్ రివర్స్ తీస్తున్న క్రమంలో వెనుక ఉన్న హర్షిత్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు



# చంద్రబాబు నాయుడు ను విమర్శిస్తుంటే పల్లా కనీసం నోరు మెదపడం లేదు

- వైసిపి కోవర్టుగా మారిన పల్లాను ను తక్షణమే అధ్యక్ష స్థానం నుంచి తొలగించాలి
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్




సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 04 : నారా చంద్రబాబు నాయుడు ను వైసిపి నాయకులు విమర్శిస్తున్నప్పటికీ కనీసం నోరు మెదపలేని స్థితిలో.. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అ పల్లా శ్రీనివాస రావు ఉన్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. పల్లా శ్రీనివాస రావు వైసిపి కోవర్టుగా వ్యవహరిస్తున్నారని దీనికి సంబంధించి పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని రామ్ తెలిపారు. ఆదివారం ఉదయం హెూటల్ దస్పల్లాలో కాఫీ విత్ పల్లా శ్రీనివాసరావు బై బి.వి.రామ్ పేరుతో ఒక కార్యక్రమం ఏర్పాటు చేశారు. వాస్తవానికి తనపై పల్లా శ్రీనివాసరావు, అతని అనుచరులు చేస్తున్న ఆరోపణలపై ముఖాముఖి చర్చకు హెూటల్ దసపల్ల వేదికగా ఏర్పాటు చేసుకొని ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. అయితే పల్లా శ్రీనివాస రావు గాని ఆయన అనుచరులు గాని కాఫీ విత్ పల్ల కార్యక్రమానికి హాజరు కాలేదు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు.. నిరీక్షించిన అనంతరం బి.వి.రావ్ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు పై ఇష్టానుసారంగా విమర్శలు చేసిన గుడివాడ అమర్ అక్రమ నిర్మాణాన్ని కూల్చకపోతే నీకు వచ్చిన నొప్పి ఏంటి అని పల్లా అనుచరులు తనను ప్రశ్నిస్తున్నారని.. అంటే వైసిపి అక్రమాలకు పల్లా కొమ్ము కాస్తున్నట్టు అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా చేతకాని ప్రగల్బాలు పలకడం పల్లాకు, అతని అనుచరులకు అలవాటుగా మారిపోయింది అన్నారు. ఇటీవల తిరుపతి గోశాలలో గోవుల మృతి నేపథ్యంలో చర్చకు వస్తానని చెప్పిన పల్లా ముఖం చాటేసారని.. రోజా బహిరంగంగానే విమర్శించారన్నారు. తాజాగా సింహాచలంలో ఘటన నేపథ్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ కనీసం వల్ల శ్రీనివాసరావు స్పందించలేదన్నారు. ఇటువంటి వైసిపి కోవర్టును తక్షణమే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్ష స్థానం నుంచి తొలగించాలని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఎవరైనా వైసిపికి అనుకూలంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు.

# భద్రాచలం త్రివేణి పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల ప్రభంజనం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), మే 04, త్రివేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎం . నిఖిల్ 587/600 మార్కులతో భద్రాచలం డివిజన్ టాప్ ప్లేస్ లో నిలిచాడు. అదేవిధంగా వై .గీతా మాధురి 583/600, ఎస్ . లక్ష్మీ హాసిని 582/600 , డి . కార్తికేయన్ 581/600 మరియు పి. వర్షిత 581/600 వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. త్రివేణి పాఠశాలలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 89 మందికి గాను 57 మందికి పైగా 500 మార్కులతో విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ సిఐ నాగరాజు గారు టాప్ ప్లేస్ లో నిలిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టాప్ ప్లేస్ లో నిలిచిన త్రివేణి పాఠశాలకు, సహకరించిన తల్లిదండ్రులకు మరియు బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంత అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరకి శుభాశీస్సులు అందించారు .త్రివేణి పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వారి యొక్క సత్తా చాటుతున్నందుకు ,ఈ ఘనవిజయాని కి చక్కటి ప్రణాళికను రూపొందిస్తున్న యాజమాన్యాని కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరుపమ,ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, అకాడమిక్ ఇన్చార్జి నరేష్ ,క్యాంపస్ ఇన్చార్జి సందీప్, సురేష్ ,తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మే4: చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మండల పరిధిలోని వారు చదువుకున్న జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ కొయ్యాల గూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 17 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు చంద్రమౌళి, హనుమంతు ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమోంటో లు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్రహారం అండర్ రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభం: ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు



సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం: ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో నగరంలోని సీతారాంపురం - అగ్రహారం రైల్వే అండర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. 15 రోజుల కిందట ఎంపీ అగ్రహారం వెళ్లి..స్వయంగా పరిశీలించి, అక్కడి పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే స్పందించి రైల్వే జీఎంను స్వయంగా కలిసి వివరించడంతో.. వెంటనే పనులు ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా.. ఆదివారం క్యాంపు కార్యాలయానికి స్థానిక రైతులు వెళ్లి ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బెల్లం శ్రీనివాస్, మందడి బ్రహ్మారెడ్డి, బొమ్మిశెట్టి రమేష్, అప్పి రెడ్డి, నర్ల శ్రీను, వెంకటేశ్వర్లు, సతీష్, వీరా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుంది, అందరం ఒకటై మోడీ ప్రభుత్వం నుండి, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 4.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని.

అక్కంపల్లి, పులిగిల్లా గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తల సమక్షంలో గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ, జై బాపు, జై భీమ్, జై సమీదాన్,కార్యక్రమం మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, , మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి బత్తిని సహదేవు మార్కెట్ చైర్మన్ బీమ్లా నాయక్ , కాసుల వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్, , బోల్ల శ్రీనివాస్ సిలుముల సత్తిరెడ్డి పాల్గొని గ్రామంలో వీధులలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ర్యాలీ నిర్వహించిన తర్వాత.

మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి మీడియా ద్వారా మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని రాజ్యాంగ సవరణలు చేయాలని రాజ్యాంగ సంస్కరణలను, మార్చాలని ప్రయత్నిస్తుందని, దీనిని దేశ ప్రజలు వ్యతిరేకించాలని, బడుగు బలహీన వర్గాల వారు అందరూ కలిసికట్టుగా ఎదిరించాలని, మీడియా ద్వారా కోరినారు.

ఈ కార్యక్రమంలో అక్కంపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు దేశిరెడ్డి వీరారెడ్డి యూత్ అధ్యక్షులు నిమ్మల కృష్ణ కేశబోయిన వెంకటేశం నిజమైన శంకరయ్య నిమ్మల వెంకటేశం బుంగమంట్ల మచ్చ గిరి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మరియు కనకపోయిన నరసింహ నిమ్మల ఆంజనేయులు సంతోష్ రెడ్డి కనక బోయిన ప్రసాద్ బుంగమట్ల రామ్మూర్తి సారగాండ్ల పరమేష్ శ్యామల సారయ్య మరియు పులిగిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు యూత్ సభ్యులు,గ్రామ శాఖ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ కౌన్సిలింగ్ ఇస్తున్న వన్ టౌన్ సీఐ జీడీ బాబు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 04 : ఈరోజు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉండే రౌడీ షీటర్లు అందరికీ కౌన్సిలింగ్ ను వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి. డి బాబు ఆధ్వర్యంలో కండక్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జి డి బాబు మాట్లాడుతూ రౌడీ షీట్లు ఎవరైనా ప్రజా శాంతికి భంగం కలిగినట్లయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని.. పీడీ యాక్ట్ లను నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగింది.

# ఉభయ జిల్లాల ప్రజావాణిని పార్లమెంట్ లో వినిపిస్తున్నా..

- ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- స్థానిక, రాష్ట్రస్థాయి సమస్యలపై లోక్ సభలో 60సార్లు ప్రస్తావించా
- కొత్తగుడెం ఎయిర్ పోర్టు, ధంసలాపురం అండర్ పాస్ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాను
- ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆస్పత్రి అభివృద్ధికి సహకరిస్తా..
- పులిగుండాల ఎకో టూరిజం పార్కు ఏర్పాటు కు కృషి చేశాం
- జర్నలిస్టులకు అండగా ఉంటానని అభయమిచ్చిన రామసహాయం
- ఖమ్మంలో పాత్రికేయుల ఆత్మీయ సమావేశం లో ఎంపీ రఘురాం రెడ్డి




**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం: ఉభయ జిల్లాల్లో విస్తరించి ఉన్న తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమావేశానికి హాజరై..జర్నలిస్టులతో ఆత్మీయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు.

లి తమది మొదట్నుంచీ ప్రజలతో ముడిపడిన జీవితమని, మున్నేరు వరదల ప్రభావమప్పుడు కరుణగిరి, బొక్కల గడ్డ, జలగం నగర్, ఖమ్మం రూరల్ మండలాల్లోని గ్రామాల్లో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టానని, 50 సార్లకు పైగా కలెక్టర్ తో చర్చించానని గుర్తు చేశారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, గ్యాస్ స్టవ్ లు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

దంసలాపురం అండర్ పాస్ కోసం కృషి..

లి జిల్లా అభివృద్ధి లక్ష్యంగా జాతీయ రహదారులు, సర్వీస్ రోడ్లు, అండర్ పాసుల రూపకల్పనకు కృషి చేసినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ఇటీవలే పొన్నెకల్లు నుంచి దంసలాపురం వరకు సర్వీస్ రోడ్డు, అండర్ పాస్ మంజూరు చేయించినట్లు వివరించారు.

కొత్తగూడెం ఎయిర్ పోర్టు అంశంపై కదలిక తెచ్చాం.. రైల్వే లైన్ అలైన్ మెంట్ మార్పించాం..

కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పార్లమెంటులో 377 నిబంధన కింద మాట్లాడినట్లు తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో 8సార్లు బేటి అయ్యి కదలిక తీసుకొచ్చానని అన్నారు. ఎయిర్పోర్ట్ అథారిటీ నుంచి ప్రత్యేక బృందం వచ్చి.. 950 ఎకరాల సర్వే చేసిందని వివరించారు. పాలేరు నియోజకవర్గంలోని అత్యంత ఖరీదైన భూముల్లోంచి రైల్వే లైన్ వెళ్తే.. రైతులు తీవ్రంగా నష్టపోను%శీ% డడంతో రైల్వే జీఎం, కేంద్ర రైల్వే శాఖ మంత్రిని పలు మార్లు కలిసి ప్రత్యామ్నాయంగా పాపటపల్లి వెన్నారం, వయా మన్నెగూడెం మరిపెడ రైల్వే లైను సూచించినట్లు తెలిపారు.

పులి గుండాలలో ఎకో టూరిజం పార్క్ కోసం సీఎం దృష్టికి..

తల్లాడ రేంజ్ పరిధి కనక గిరి అడవుల్లో పులి గుండాల ఎకో టూరిజం పార్కు కోసం కృషి చేస్తున్నట్టు ఎంపీ తెలిపారు. జిల్లాకు సంబంధించి అనేక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది..

తాను పోటీ చేసినప్పటి నుంచి... అఖండ విజయంలో, ఈరోజు వరకు ప్రజా సంబంధాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో.. మీడియా పాత్రికేయుల పాత్ర వినలేనిదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, రైల్వే రాయితీ పాసుల గురించి పత్రికేయులు వివరించగా.. కచ్చితంగా తన వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో.. ఖమ్మం నగరం, నియోజకవర్గ పరిధిలోని మీడియా పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సృజన, నవదీప్ లను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్..



**తల్లాడ మే 04, సీకే న్యూస్‌లిప్రతినిధి విజయ్ ....** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు గొడ్ల బాబురావు ఉమారాణిల కుమార్తె సృజన,నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం కుమారుడు నవదీప్ కు పంచకట్టు వేడుక ఆదివారం అన్నారుగూడెం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దీవించారు.

ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన తల్లాడ మాజీ ఎంపీపీ..



**తల్లాడ మే 04, (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ....**నూతన వస్త్రాలంకరణ మహోత్సవం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు గొడ్ల బాబురావు ఉమారాణిల కుమార్తె సృజన,నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం వారి కుమారుడు నవదీప్ కు పంచకట్టు వేడుక ఆదివారం అన్నారుగూడెం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై వారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తల్లాడ మండల మాజీ జెడ్పిటిసి దిరిశాల ప్రమీల,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకటలాల్,ఆ పార్టీ జోనల్ సభ్యులు దిరిశాల దాసురావు, నాయకులు మారెళ్ళ దేవేందర్,అసిస్టెంట్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్నపల్లి శ్రీనివాసరావు, ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ పగిడిపల్లి వెంకటేశ్వరరావు,గోడ్ల వెంకటరత్నం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## SSC రిజల్ట్స్ లో టాప్ మార్క్స్ సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన ఎంపీ రామసహాయం



**సి కె న్యూస్ ప్రతినిధి:**2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం ఎంపీ రామసహయం రఘురాంరెడ్డి

తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ %వీ్రా% గారికి వివరించారు. %వీ్రా% గారు మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన చదువుల వల్ల ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయి అని భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని కొనియాడారు.

నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యు వి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాస్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో

త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన మందులు, అర్హత లేని డాక్టర్లతో రోగుల ప్రాణాలతో చెలగాటమాడే హాస్పటల్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.

### సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు కె. కల్పన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 04,** భద్రాచలం కాలం చెల్లిన మందులు అర్హత లేని డాక్టర్లు వసతులు లేని హాస్పిటల్లో వైద్యం పేరుతో రోగుల ప్రాణాలు తీస్తున్న హాస్పిటల్ పై ప్రభుత్వం నిగా పెట్టాలని అట్టి ఓనర్లపై డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ ల్యాండ్ డిమాండ్ చేస్తుంది. లేనిదేల ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నది.

సత్తుపల్లి పట్నంలో రెస్టారెంట్ సమీపంలో ఎస్ వి సి ప్రైవేటు ఆసుపత్రిలో చింతలపూడి మండలం కోటపాడు గ్రామానికి చెందిన పాముర్తి జోత్స్న అనే వివాహిత మహిళ చేరగా ఆపరేషన్ అనంతరం మరణించింది దాంతో బంధువులు ఆందోళనతో విషయం బయటపడింది ఈ విషయంపై స్పందించిన సత్తుపల్లి డి ఎం హెచ్ ఓ డాక్టర్ సీతారాం సంబంధిత హాస్పిటల్ సందర్శించి పరిశీలించగా కాలం తీరిన మందులు వాడినట్లు అర్హత లేని ఎంబిబిఎస్ డాక్టర్ సరికొండ హర్షిత్ ఆపరేషన్ చేయడం వల్ల, సరైన వసతులు లేవని డిఎంఎస్ఓ ప్రకటించారు ఇలాంటి పరిస్థితులు భద్రాచలంతో సహా జిల్లాలో జరుగుతున్నందున ప్రభుత్వం నిఘ పెట్టి రోగుల ప్రాణాలను కాపాడాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. చనిపోయిన మహిళ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఆందోళన చేపడుతావని హెచ్చరిస్తున్నది.

## కమ్యూనిస్టు యోధుడు 'గురుప్రసాదరావు'కు ఘన వీడ్కోలు.

- భారీగా తరలివచ్చిన సిపిఐ శ్రేణులు, అభిమానులు.
- జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమ యాత్ర.
- వైద్యవిద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత.
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని, మంత్రి తుమ్మల.
- ఉత్తమ కమ్యూనిస్టు, మానవతావాది గురుప్రసాద్ : కూనంనేని.
- అమరనేతల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలి : తుమ్మల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 04,**కొత్తగూడెం : సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావుకు సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు, అభిమానులు, న్యాయవాదులు ఘన వీడ్కోలు పలికారు. 93 ఎళ్ల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ విశాఖపట్నం లోని తన బంధువుల గృహంలో మృతి చెందాగా అయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు, ప్రజల సందర్శనార్థం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతో పాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాద రావు ఉత్తమ కమ్యూనిస్టు అని, తన తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని, అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్థంగా పేదవర్గాల సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, పరిసర మండలాల్లో రాజాకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని, ప్రజాఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను, జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని, ఎలాంటి పదవులను ఆశించకుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని, అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్ బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటం రాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి పూర్ణదందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పోలమూరి శ్రీనివాస్, కె రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు వున్నారు.



## నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన జర్నలిస్టులు..




**తల్లాడ మే 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ: నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన జర్నలిస్టులు తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు గొడ్ల బాబురావు ఉమారాణిల కుమార్తె సృజన కుమారుడు నవదీప్ కు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం మరియు పంచకట్టు వేడుక ఆదివారం అన్నారుగూడెం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల జర్నలిస్టులు హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిపల్లి నారాయణ, సీనియర్ జర్నలిస్టులు దుగ్గిదేవర అజయ్ కుమార్, దాసరి శ్రీనివాసరావు,హనుమంతరావు,మోదుగు జయరాజు,రుద్రాక్ష నరసింహచారి,గొడ్ల శ్రీనివాస్,షేక్ మెహరాజ్,బాబు,శ్రీనివాస్, నారపోగు ప్రసాద్,విజయ్ అప్పలరాజు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ ను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి:**రఘునాథ పాలెం: జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు తండ్రి పిచ్చయ్య ఇటీవల మరణించగా.. వారి స్వగ్రామం వీ.వెంకటాయపాలెం గ్రామానికి వెళ్లి.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కాపా ఆదినారాయణ,

# సినీ నటుడు విజయ్ దేవరకొండపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు గిరిజన సంఘాలు ఫిర్యాదు...

సికె న్యూస్ ప్రతినిధి :హీరో సూర్య నటించిన 'రెట్రో' సినిమా ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన సినీ నటుడు విజయ్ దేవరకొండ, గిరిజనుల గురించి మాట్లాడుతూ, "500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా, మినిమమ్ కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారు" అని వ్యాఖ్యానించారు. మా జాతి బిడ్డలను పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చి, గిరిజనుల మనోభావాలను కించపరిచే విధంగా ఆయన వ్యాఖ్యానించారని గిరిజన సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు అశోక్ రాథోడ్, లక్‌పతి నాయక్, పవన్ రాథోడ్, గజ నాయక్, రాజు రాథోడ్, బాబు నాయక్ పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంనకు హాజరైన వైఎస్సార్సీపీ నాయకులు.



సి కే న్యూస్ ఎమ్మిగనూరు మే 04,నందవరం మండల పరిధిలోని ఇబ్రహీంపురం గ్రామంలో 3వ వార్డు మెంబర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంనకు ముఖ్య అతిథులు గా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివారెడ్డి గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి హాజరై ప్రభాకర్ రెడ్డి ని అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన లక్ష్మీపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



సి కే న్యూస్ గూడూరు మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోఅనారోగ్యానికి గురైన తేజావత్ సురేష్ కుమారుడికి 20000/- రూపాయలు వాంకుడోత్ నవీన్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కును అందజేయడం జరిగింది
అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భానోత్ లక్ష్మణ్ బానోత్ సంతోష్ బానోత్ విష్ణువర్ధన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మే 10న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.



సి కే న్యూస్ గూడూరు మండల కేంద్రంలో మే 10 వ తారీఖున అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయబోతున్నట్లు అంబేద్కర్ కమిటీ చైర్మన్ కత్తి స్వామి తెలిపారు. మండలంలోని అరవింద హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కత్తి స్వామి మాట్లాడుతూ ఆరోజున రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య. మురళి నాయక్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రియతమా, ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి, చేసి అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనబోతున్నందున రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రాంతీయ పార్టీల కచ్చితంగా శనివారం నాడుతలపెట్టే కార్యక్రమానికి పలు పార్టీల శ్రేణులు,కార్యకర్తలు గ్రామస్తులు, కుల సంఘ నాయకులు, కుల పెద్దలు కార్యక్రమాన్ని విచ్చేసి విజయవంతం చేయాలని కత్తి స్వామి పిలుపునిచ్చారు. హిందు ఉత్సవ కమిటీ చైర్మన్ పింగిలి శ్రీనివాస్,నూనవత్ రమేష్ నాయక్, సిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు నూకల. ఉపేందర్, ఉపాధ్యాయులు రామన్న, గోపి, ఎల్ హెచ్ పి నాయకులు రామచందర్, మాల మహానాడు అధ్యక్షులు సిహెచ్ హరీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోడ ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా నేలకొండపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**● 27 ఏండ్ల అనంతరం ఆత్మీయ కలయిక**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1993-1998 మధ్యకాలంలో 6 నుండి 10 తరగతి చదువుకున్న బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నేలకొండపల్లి బౌద్ధ స్తూపం పార్కు నందు ఘనంగా నిర్వహించారు. 27 ఏళ్ల అనంతరం కలుసుకున్న ఆత్మీయ మిత్రులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో గడిపారు. పసందైన వంటకాలతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా నాడు బోధించిన గురువులను ఘనంగా సత్కరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి జ్యూట్ బ్యాగులను గిఫ్టులుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు విజయరాజ్ ధనమూర్తి జార్జ్ రషీద్ భాస్కర్రావు ప్రభాకర్ ఝాన్సీ మేడం రాగలత ఆశ సుధా టీచర్లు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెట్ టు గెదర్ నిర్వహణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం (జర్నలిస్ట్ ) కాశీబోయిన శ్రీనివాస్ రామవరపు నాగరాజు దేవరశెట్టి మురళి శ్రీకాంత్ షావలి (పాషా ) నాగరాజు ( కానిస్టేబుల్) కాల్వ సుజాత శైలజ విజయలక్ష్మి పేరాల నాగమణి భవాని జి శిరీష లక్ష్మి వెలగపూడి శేఖర్ కే శిరీష రఘునాథ్ ఖాజా నసీరుద్దీన్ సామల వెంకటేశ్వర్లు గౌస్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.కే.పీ సెంటర్లను సందర్శించిన ఉబ్బు వెంకటయ్య



చౌటుప్పల్. సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల కేంద్రంలోని మల్కాపూరం, డి. నాగారం, అల్లాపురం, ఏనుగంటి తండా గ్రామలలోని ఐకేపీ సెంటర్ లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్, డైరెక్టర్లు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రైతులతో మాట్లాడారు. రానున్న 2, 3రోజులలో వర్ష సూచన ఉన్నందు వలన రైతులు జాగ్రత్తగా ఉండాలని, అలాగే కాంటలలో ఎలాంటి లోపాలు లేకుండా ధాన్యాన్ని తూకం వేయాలని హమాలీలకు సూచించారు. రైతులను మోసం చేయవద్దని హెచ్చరించారు. అలాగే తుకాలు 41 కేజీలు పెట్టాలన్నారు.
తూకం చెయ్యగానే వెంటనే లోడింగ్ చెయ్యాలన్నారు.
మ్యాచుర్ 16నుండి 17 వరకు రావాలన్నారు.
రైతులు కొనుగోలు సంఘానికి సహకరించాలన్నారు.
వర్షం వచ్చే సూచనలు వున్నాయి కాబట్టి రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలన్నారు.
రైతులు మధ్య దాళరులకు ధాన్యం అమ్మ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్ లు కరంటోతు శంకర్ నాయక్,ఎండీ గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ వెంకట్, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన సదస్సులు

**-రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
**-మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు**

చౌటుప్పల్, సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్, నారాయణపురం, భూదాన్ పోచంపల్లి మండలాల్లోని 42 గ్రామాలలో "రైతు ముంగిట్లో " శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించబడుతుందని చౌటుప్పల్, నారాయణపూర్, భూదాన్ పోచంపల్లి మండలాల రైతులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు పత్రికకి ఇచ్చిన ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఆయా గ్రామాలలోని వ్యవసాయ శాఖ సహాయంతో వివిధ రైతు వేదికలలో నిర్వహించబడుతుందని తెలిపారు. అధిక మోతాదులో యూరియా ఎరువులు వాడకుండుట, సాగునీరు సద్వినియోగం, రసాయనాల వాడకం, పంటల వైవిధ్యం, చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడటం, అలాగే కొనుగోలు చేసిన రసీదులను భద్రపరచుకునే విధానం వంటి విషయాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఈనెల 5 సోమవారం ఉదయం ఎన్ని గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు" రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ అవగాహన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ భద్రు, డాక్టర్ అనిల్ కుమార్, వ్యవసాయ విద్యార్థులు, చౌటుప్పల్ వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తారనాధికారి, అభ్యుదయ రైతులు పాల్గొంటున్నారని తెలిపారు. కాబట్టి రైతు సోదరులు ఈ కార్యక్రమానికి సకాలంలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మండల యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు



సి కే న్యూస్ గూడూరు మండల కేంద్రంలోని పొనుగోడు గ్రామంలో ఆదివారం రోజున గ్రామంలోని శ్రీరాముల రుచితకు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అవ్వగా ఆ చెక్కును వారి తండ్రి శ్రీరాముల కృష్ణమూర్తి కి అందజేసిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొలికొండ మధు

## అమ్మవారి దేవరను శుభ సంతోషాలతో జరుపుకోవాలి.... డి ఎస్పీ, ఉపేంద్ర బాబు



నందవరం మండలం సి కే న్యూస్ నందవరం మండల పరిధిలో
నాగలదిన్నె గ్రామము లో ఈ నెల 6, 7 వ తేదీలలో జరగ బోయే అమ్మ వారి దేవర శుభ సందర్భంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా దేవర ను జాగ్రత్తగా, అనందంగా జరుపుకోవాలని ఎమ్మిగనూరు డీస్పీ ఉపెంద్రబాబు , ఎమ్మిగనూరు రూరల్ సీఐ మధుసూదన్ రావు మరియు నందవరం %వా×% కేశవ ఆధ్వర్యములో నాగలదిన్నె గ్రామము నందు గ్రామ సభను ఏర్పాటు చేయడం అయినది. సమావేశానికి గ్రామ పెద్దలు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాక్ కౌంటర్ ఎటాక్.. భారత నౌకలకు తమ ఓడరేవుల్లో నో ఎంట్రీ!



ఉగ్రవాదానికి సపోర్ట్ చేస్తున్నందుకు పాకిస్తాన్ నుంచి డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా వచ్చే దిగుమతులపై బ్యాన్ విధిస్తూ భారత్ ఆర్డర్స్ జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో పాకిస్తాన్ రివర్స్ గేర్ వేసింది. భారత జెండా ఉన్న నౌకలు తమ పోర్టులను ఉపయోగించుకోవడాన్ని బ్యాన్ చేస్తున్నట్లు అనౌన్స్ చేసింది. అంతేకాదు, భారత్ నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై కూడా బ్యాన్ చేస్తున్నట్లు చెప్పింది. పాక్ నౌకలు కూడా ఇండియాలోని పోర్టులకు వెళ్లడానికి వీల్లేదని అక్కడి పెద్ద అధికారులు రూల్స్ పెట్టారు. న్యూఢిల్లీతో కొనసాగుతున్న టెన్షన్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్తాన్ సముద్ర వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**పాకిస్తాన్‌పై మరిన్ని ఆంక్షలు**

పాకిస్తాన్ నుంచి వచ్చే దిగుమతుల మీద బ్యాన్ విధిస్తున్నట్లు భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ శనివారం ఒక నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. పాకిస్తాన్ నుంచి మన దేశానికి వచ్చే అన్ని రకాల ప్రొడక్ట్స్‌కు ఈ బ్యాన్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ క్లోజ్ చేసింది. ఆ దేశ జెండాతో ఉన్న షిప్స్ ఇండియన్ పోర్టుల్లోకి రాకుండా సెంట్రల్ గవర్నమెంట్ బ్యాన్ విధించింది. మర్చెంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ రూల్స్ వెంటనే అమల్లోకి వస్తాయని చెప్పింది. అటు ఇండియన్ షిప్స్ కూడా పాకిస్తాన్ పోర్టుల్లోకి వెళ్లకూడదని తేల్చి చెప్పేసింది. ఇదివరకే పాకిస్తాన్ ఫ్లైట్స్‌కు మన ఎయిర్‌స్పేస్‌ను క్లోజ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఆ దేశం నుంచి ఇండియాకు వేర్వేరు మార్గాల్లో వచ్చే అన్ని రకాల లెటర్స్, పార్సిల్స్ రవాణాను కూడా ఆపేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ అనౌన్స్ చేసింది. 2019లో పుల్వామా టెర్రరిస్ట్ అటాక్ తర్వాత పాకిస్తాన్ దిగుమతులపై 200శాతం ట్యాక్స్ వేసింది సెంట్రల్ గవర్నమెంట్. దాంతో అవి చాలా వరకు తగ్గిపోయాయి. పహల్గామ్ టెర్రరిస్ట్ అటాక్, బోర్డర్‌లో కవ్వింపు చర్యల నేపథ్యంలో ఇప్పుడు ఇతర దేశాల ద్వారా పాకిస్తాన్ నుంచి వచ్చే దిగుమతులను కూడా ఆపేసింది. దీంతో ఇండియాకు ఎక్స్‌పోర్ట్స్‌పైనే ఆధారపడుతున్న పాకిస్తాన్‌లోని కొన్ని ఇండస్ట్రీలపై బాగా ఎఫెక్ట్ పడే ఛాన్స్ ఉండడంతో ఆ దేశం రివర్స్ యాక్షన్ తీసుకుంటోంది.

## డీజీపీపై తీవ్ర వ్యాఖ్యలు.. ప్రపంచ యాత్రికుడు అన్వేష్ పై కేసు



కాలం మారింది. ప్రజలు ఎంచుకునే మాధ్యమాలు మారుతున్నాయి. మీడియాను హైజాక్ చేసిన సోషల్ మీడియా ఎంట్రీ తర్వాత.. వెలుగులోకి వస్తున్న సమాచారం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. మన చుట్టూ జరిగే చాలా అంశాలకు సంబంధించిన వివరాల కంటే వ్యాఖ్యానాలు ఎక్కువ అవుతున్నాయి. వ్యాఖ్యానం తప్పు కాదు. కాకుంటే.. నోటికి వచ్చినట్లుగా చెబుతూ.. చెప్పాల్సిన సమాచారానికి భిన్నంగా వివరాలు అందించటంతోనే అసలు చిక్కంతా. ప్రపంచ యాత్రికుడు ట్యాగ్ తో దేశ దేశాలు తిరుగుతూ.. తనదైన విలక్షణ మాడ్యులేషన్ తో స్వల్ప వ్యవధిలోనే పేరు ప్రఖ్యాతుల్ని సొంతం చేసుకున్న యూట్యూబర్ అన్వేష్.ఇటీవల కాలంలో ఇతగాడు చేస్తున్న వ్యాఖ్యలు.. తనకు తెలిసిన సమాచారాన్ని తెలిసినట్లుగా కాకుండా.. నోటికి వచ్చినట్లుగా వివరాలు అందిస్తున్న తీరు విమర్శలకు గురి చేస్తోంది. అదే సమయంలో అతడిపై కేసులు నమోదు చేసేలా చేస్తోంది. తాజాగా అలాంటి ఉదంతమే మరొకటి చోటు చేసుకుంది. అన్వేష్ పై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. తెలంగాణ డీజీపీ జితేందర్.. మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి.. ఐఏఎస్ అధికారులు శాంతకుమారి.. దానకిశోర్.. వికాస్ రాజు తదితరులు హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్ ల ప్రచారం పేరుతో రూ.300 కోట్లు కొట్టేశారంటూ ఓ వీడియో ద్వారా తప్పుడు ప్రచారం చేసిన వైనంపై సైబర్ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ప్రజల్లో గందరగోళాన్ని క్రియేట్ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ అధికారుల చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్టను దెబ్బ తీయటం.. పరువుకు భంగం వాటిల్లేలా వీడియోలు చేయటాన్ని తీవ్రంగా పరిగణిస్తూ.. కేసు నమోదు చేశారు. తప్పుడు సమాచారానని వ్యాప్తి చేసేలా వీడియో కంటెంట్ క్రియేటర్ మీద చర్యలు తీసుకోవటానికి సైబర్ పోలీసులు సమాయుత్తమవుతున్నారు.

## 'రిచ్ డాడ్.. పూర్ డాడ్' రచయిత వైరల్ పోస్టు

ప్రపంచంలో ఉన్న పుస్తకాల్లో తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకాల జాబితాలో ఉండే ఒక పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్. ఈ పుస్తకం బోలెడన్ని భాషల్లో లభ్యమవుతంది. నిజానికి పుస్తకం ద్వారా 'రాబర్ట్ కియోసాకి' ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యారు. ఈ పుస్తకానికి ముందు.. తర్వాత పలు బుక్స్ రాసినప్పటికి ఈ పుస్తకం పొందినంత ఆదరణ మరే పుస్తకం పొందలేదనే చెప్పాలి. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన ఒక సుదీర్ఘ పోస్టు పెట్టారు. సోషల్ మీడియాలో షేర్ చేసుకున్న ఈ పోస్టు చదివినంతనే టెన్షన్ పుట్టేయటం ఖాయం. వైరల్ గా మారిన ఈ పోస్టులో ఆయన పలు కీలక అంశాల్ని ప్రస్తావించారు. భయపెడుతూనే బెదిరిపోవద్దన్న సందేశాన్ని ఇచ్చిన ఆయన పోస్టును చదవాల్సిందే. రానున్న రోజుల్లో చోటు చేసుకునే పరిణామాలు.. వాటి కారణంగా ఎలాంటి పరిస్థితులు ఎదురు కానున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా వచ్చే అవకాశాల గురించి చర్చించారు. ఇంతకూ ఆయన ఏమన్నారంటే.. "ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. మార్కెట్ క్రాష్ అవుతాయి. గుర్తుంచుకోండి. అయితే.. వీటికి భయపడాల్సిన అవసరం లేదు. దేనికైనా సిద్ధంగా ఉండండి. దీన్నో అవకాశంగా తీసుకోండి. మార్కెట్ పతనం అయ్యే వేళ.. చాలా తెలివిగా పెట్టుబడులు పెట్టాలి. ఆ సమయంలోనే నిజమైన ఆస్తులు అమ్మకానికి వస్తాయి. అనేక కారణాలతో మార్కెట్లు అల్లకల్లోలం సంభవిస్తుంది. ఆర్థిక సంక్షోభాన్ని తిప్పి కొట్టేందుకు.. అభ్యాసంగా మార్చుకోవాలి" అని వివరించారు.

# టెన్షన్ పెంచుతున్న పాక్.. అణుబూచి చూపిస్తూ భారత్‌ను భయపెట్టాలని చూస్తోందా?

భారత్ పాక్ బెదిరింపులను ఎంతమాత్రం పట్టించుకోవడం లేదు. పైగా పెహల్గాం ఘటనకు నిరసనగా ప్రతీకార చర్యలకు సిద్ధమవుతుండటంతో పాకిస్తాన్‌కు గుండెల్లో గుబులు మొదలైంది. అందుకే కవ్వింపు చర్యలను ఆపకుండా, తాజాగా రష్యాలోని పాకిస్తాన్ రాయబారి మహమ్మద్ ఖలీద్ జమాలీ భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశాడు. న్యూఢిల్లీ తమపై దాడి చేస్తే అణ్వాయుధాలతో సహా తమ పూర్తి శక్తిని ఉపయోగిస్తామని హెచ్చరించాడు. రష్యాకు చెందిన ఆర్టీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశాడు. "భారత్‌కు చెందిన బాధ్యత లేని మీడియాలో వస్తున్న ప్రకటనలు మమ్మల్ని తప్పకుండా స్పందించేలా చేస్తున్నాయి. ఇటీవల లీకైనట్లు చెబుతున్న డాక్యుమెంట్స్‌లో భారత్ కొన్ని ప్రాంతాల్లో కచ్చితంగా దాడులు చేయబోతున్నట్లు తెలిసింది. ఆ దేశంతో యుద్ధం వస్తే మా సైన్యం సంఖ్యను చూసి భయపడమని మేము స్పష్టం చేస్తున్నాం. మా ప్రజల మద్దతుతో పాటు సంప్రదాయ, అణు బలంతో పూర్తి స్థాయిలో ప్రతిస్పందిస్తాం" అని జమాలీ అన్నాడు.పాకిస్తాన్ మద్దతుతో పహల్గామ్‌లోని బైసారన్ లోయలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఆ టెర్రరిస్టులు పాకిస్తాన్ జాతీయులని తేలింది. వారిలో ఒకడు పాకిస్తాన్ మాజీ పారా కమాండో అని కూడా గుర్తించారు. ఈ ఉగ్రదాడిపై న్యూఢిల్లీ తీవ్రంగా స్పందిస్తుందని పాకిస్తాన్ బాగా భయపడుతోంది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసి భారత్ ఇస్లామాబాద్‌కు భారీ షాక్ ఇచ్చింది. ఉగ్రవాదులపై, వారికి సహాయం చేసే వారిపై చర్యలు



తీసుకోవడానికి భద్రతా దళాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఎక్కడ, ఎప్పుడు ఎలా దెబ్బ కొట్టాలో వారే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు. ఈ పరిస్థితుల్లో సైనిక చర్య కూడా ఉండవచ్చనే భయంతో పాకిస్తాన్ యుద్ధం వస్తే అణ్వాయుధాలు ఉపయోగిస్తామని పదే పదే ప్రకటనలు చేస్తోంది. గత వారం ఆ దేశ రైల్వే శాఖ మంత్రి హనీఫ్ అబ్బాసీ మాట్లాడుతూ తమ వద్ద ఉన్న ఘజన్నవీ, ఘోరీ, షహీన్ క్షిపణులు, 130 అణ్వాయుధాలు భారత్ కోసమే సిద్ధంగా ఉన్నాయని ప్రకటించాడు.

# పహల్గాం తర్వాత పంజాబ్‌లో కలకలం.. పాకిస్తాన్‌తో లింకులున్న ఇద్దరు అరెస్ట్!

పహల్గాం ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. దీంతో భారత భద్రతా దళాలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అమృత్‌సర్‌లో పాకిస్తాన్ గూఢచర్య సంస్థలకు రహస్య సమాచారం లీక్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం సంచలనం సృష్టిస్తోంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ అరెస్టులు జాతీయ భద్రతకు సంబంధించిన కీలకమైన పరిణామంగా చూడొచ్చు. పంజాబ్ పోలీసులు అమృత్‌సర్ నుండి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారు పాకిస్తాన్ గూఢచర్య సంస్థలకు రహస్య సైనిక సమాచారాన్ని లీక్ చేస్తున్నారని వీరి పై ఆరోపణలు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించిన తర్వాత భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసిన సమయంలో ఈ అరెస్టులు జరిగాయి. పంజాబ్ డీజీపీ పోలీసులు తమ అధికారిక ఎక్స్ అకౌంట్ ద్వారా ఈ వివరాలను విడుదల చేశారు. ఈ అరెస్టులను గూఢచర్య వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. "ముఖ్యమైన గూఢచర్య వ్యతిరేక చర్యలో భాగంగా అమృత్‌సర్ రూరల్ పోలీసులు మే 3, 2025న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారు పాలక్ షేర్ మసీహ్, సూరజ్ మసీహ్. వారు అమృత్‌సర్‌లోని ఆర్మీ కంటోన్మెంట్ ప్రాంతాలు, ఎయిర్ బేస్‌ల రహస్య సమాచారం, ఫోటోలను లీక్ చేయడంలో వారి పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయి. ప్రాథమిక విచారణలో ప్రస్తుతం అమృత్‌సర్ సెంట్రల్ జైలులో ఉన్న హర్‌ప్రీత్ సింగ్ ద్వారా వారికి పాకిస్తాన్ గూఢచర్య సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. అధికారిక రహస్యాల చట్టం కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది" అని వారు పేర్కొన్నారు.

దర్యాప్తు లోతుగా సాగుతున్న కొద్దీ మరిన్ని కీలక విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. పంజాబ్ పోలీసులు భారత సైన్యానికి అండగా నిలుస్తారని, జాతీయ ప్రయోజనాలను కాపాడడంలో తమ కర్తవ్యానికి కట్టుబడి ఉంటారని వారు స్పష్టం చేశారు. ఈ అరెస్టులు పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన రెండవ క్యాబినెట్ కమిటీ ఆన్



సెక్యూరిటీ సమావేశం జరిగిన మరుసటి రోజు జరిగాయి. ప్రాణాంతకమైన దాడికి పాల్పడిన వారిని మట్టుబెట్టడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత సైన్యానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడిలో ఒక ఉగ్రవాది పాకిస్తాన్ స్పెషల్ సర్వీసెస్ గ్రూప్ మాజీ కమాండోగా గుర్తించారు. భారత్, పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖ కూడా కాల్పుల ఉల్లంఘనలను చూస్తోంది. పాకిస్తాన్ దళాలు వరుసగా పదవ రోజు కూడా జమ్మూకాశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరి, మెండార్, నౌషేరా, సుందర్‌బని, అఖ్నూర్ సహా అనేక ప్రాంతాలలో రెచ్చగొట్టే కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయి. భారత సైన్యం తగిన రీతిలో స్పందిస్తోంది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది మరణించిన కొద్దిసేపటికే, ఏప్రిల్ 24, 2025న ఈ ఉల్లంఘనలు ప్రారంభమయ్యాయి. భారతదేశం సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో తీవ్రమయ్యాయి.

# అతడి రక్తం నుంచి పాము విషానికి విరుగుడు.. అదెలా?



వినేందుకే ఒళ్లు జలదరించే ఉదంతాలు.. వాస్తవాలన్న విషయాన్ని నమ్మేందుకు కాస్త కష్టమవుతుంటుంది. ఇప్పుడు చెప్పే వ్యక్తికి సంబంధించిన వివరాలు కూడా ఆ కోవకే వస్తాయి. వందల సంఖ్యలో పాముకాట్లతోనూ.. పాము విషాన్ని క్రమపద్ధతిలో ఎక్కించుకున్న ఒక వ్యక్తి రక్తం నుంచి అమెరికా వైద్యులు విషానికి విరుగుడును డెవలప్ చేశారు. విన్నంతనే నమ్మశక్యంగా అనిపించని రీతిలో ఉండే ఈ వ్యక్తి పేరు తిమోతీ ఫ్రీడ్. ఇతడు అమెరికాలోని విస్కాన్సిన్ లో ఉంటారు.ఇతడికి విష సర్పాలు అంటే ఆసక్తి ఎక్కువ. తన ఇంట్లో పదుల సంఖ్యలో పాముల్ని పెంచుకుంటూ ఉంటాడు. ఒకవేళ.. పొరపాటున పాములు కాటు వేస్తే.. ఆ విషంతో తనకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వీలుగా.. తక్కువ మోతాదులో పాము విషాన్ని శరీరంలోకి ఎక్కించుకునేవాడు. నెమ్మది నెమ్మదిగా డోసు పెంచాడు. ఆ తర్వాతి కాలంలో పాముల చేత కాటు వేయించుకునేవాడు.అతనికి ఏమీ అయ్యేది కాదు. మొదట్లో ఇలా చేయటం షురూ చేసినప్పుడు కాస్తంత టెన్షన్ పడిన వాస్తవమేనంటూ అంగీకరిస్తారు తిమోతి. తర్వాతి దశల్లో పాము చేత కాటు వేయించుకోవటం.. విషాన్ని ఒంట్లోకి ఎక్కించుకోవటం పెద్ద విషయంగా అతనికి ఉండేది కాదు. ఈ తరహా పనుల్ని పదుల సంఖ్యలో కాదు వందల సంఖ్యలో చేసుకోవటం మరింత షాకింగ్ అంశం.18 ఏళ్ల వ్యవధిలో ఏకంగా 856 సార్లు పాముకాటు వేయించుకోవటమో.. పాము విషాన్ని ఒంట్లోకి ఎక్కించుకోవటమో చేశాడు. ఇందులో పదహారు రకాల డేంజర్ జాతులకు చెందిన పాముల విషాలు ఉన్నాయి. ఇతనికి ఉన్న ప్రత్యేక అలవాటు కారణంగా ఇతడి శరీరంలో పాము విషాన్ని సమర్థంగా ఎదుర్కొనే యాంటీబాడీలు తయారయ్యాయి. దీంతో.. ఇతగాడి గురించి తెలిసిన పరిశోధకులు.. ఇతడి రక్తాన్ని సేకరించి.. పరిశోధనలు చేశారు.

వీరి పరిశోధనల్లో తేలిందేమంటే.. అనేక రకాల పాముల విషాన్ని ఇతడి బాడీ సమర్థంగా ఎదుర్కొంటుందన్న విషయాన్ని గుర్తించారు. ఇతడు దానం ఇచ్చిన రక్తంతో సెంటీవ్యాక్స్ అనే టీకా తయారీ సంస్థ.. పాము విషానికి విరుగుడైన యాంటీ వెనమ్ ను తయారు చేసింది. దీన్ని పరీక్షించేందుకు శాస్త్రవేత్తలు ఎలుకలపై పరీక్షలు జరిపారు.మాంబాలు.. కోబ్రాలు.. కట్ల పాములతో సహా ప్రపంచంలోని దాదాపు సగం పాము జాతులకు విషాలకు సంబంధించినవి ఎలుకలకు ఎక్కించి.. అనంతరం తిమోతీ రక్తంతో తయారు చేసిన యాంటీ బాడీలను ఎలుకలకు ఇచ్చారు. ఈ క్రమంలో పాము విషాన్ని.. తిమోతీ యాంటీ బాడీలు నిర్వీర్యం చేయటాన్ని గుర్తించారు. ఇలా అన్ని రకాల విషాలను నిర్వీర్యం చేసే యాంటీబాడీల మిశ్రమాన్నిశాస్త్రవేత్తలు డెవలప్ చేశారు. అయితే.. దీన్ని మనుసులపై ప్రయోగించటానికి కొన్నేళ్లు పడుతుందని చెబుతున్నారు. ఎలుకలపై జరిపిన ఈ పరీక్షలు తర్వాతి కాలంలో కుక్కలపై పరీక్షిస్తారు.ఇప్పటివరకు పాము విషానికి విరుగుడు యాంటీ బాడీలను గుర్రాలు.. గొర్రెల నుంచి తయారు చేసేవారు. పాము విషాన్ని వీటిల్లోకి ఎక్కించి.. వాటి బాడీలో తయారయ్యే యాంటీ బాడీలను సేకరించి మందులు తయారు చేసేవారు. ఇప్పటివరకు ఇదే పాము విషానికి విరుగుడుగా భావించేవారు. అయితే.. ఈ తరహా యాంటీ వెనమ్ బాధితులకు కొన్నిసార్లు దుష్ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. తిమోతీ రక్తంతో తయారు చేసిన యాంటీ బాడీలు ఈ సమస్యకు పరిష్కారంగా భావిస్తున్నారు. అయితే.. ఈ పరిశోధనలు తుదిరూపునకు చేరుకోవటానికి కొన్నేళ్లు పడుతుందని చెబుతున్నారు.

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

# మనం వాడే వంట నూనె రొమ్ము క్యాన్సర్ ఉద్ధృతికి కారణమట!

మనందరి ఇళ్లల్లో నిత్యం వాడే వంటనూనెల్లో ఉండే ఒక సాధారణమైన కొవ్వు ఆమ్లం, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్ రొమ్ము క్యాన్సర్‌ను మరింత ప్రమాదకరంగా మార్చే అవకాశం ఉందని తాజా పరిశోధనలో వెల్లడైంది. వెయిల్ కార్నెల్ మెడిసిన్‌కు చెందిన శాస్త్రవేత్తలు జరిపిన ఈ అధ్యయనంలో లినోలెయిక్ యాసిడ్ అనే ఈ పదార్థం కణితి కణాల్లో ఒక కీలకమైన వృద్ధి ప్రక్రియను ప్రేరేపిస్తుందని గుర్తించారు.

ఈ పరిశోధన ప్రకారం, లినోలెయిక్ యాసిడ్ ఎఫ్ఏబీపీ5 అనే ఒక నిర్దిష్ట ప్రోటీన్‌తో కలిసి ట్రిపుల్ నెగటివ్ రొమ్ము క్యాన్సర్ కణాల పెరుగుదలను గణనీయంగా పెంచుతుంది. ట్రిపుల్ నెగటివ్ రొమ్ము క్యాన్సర్ అనేది చికిత్సకు కష్టతరమైన మరియు వేగంగా వ్యాప్తి చెందే రకమైన క్యాన్సర్. ఈ నేపథ్యంలో, ఈ పరిశోధన ఫలితాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.


పరిశోధకులు కణితి కణాలపై జరిపిన ప్రయోగాల్లో, లినోలెయిక్ యాసిడ్ ఎఫ్ఏబీపీ5 ప్రోటీన్‌తో బంధం ఏర్పరచుకున్నప్పుడు, కణాల పెరుగుదల మరియు వ్యాప్తి గణనీయంగా పెరిగినట్లు కనుగొన్నారు. అంతేకాకుండా, ఎఫ్ఏబీపీ5 ప్రోటీన్‌ను నిరోధించినప్పుడు, లినోలెయిక్ యాసిడ్ యొక్క ప్రభావం తగ్గిందని వారు గుర్తించారు.


ఈ పరిశోధన యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, అధ్యయనానికి నేతృత్వం వహించిన శాస్త్రవేత్త డాక్టర్... (అసలు కథనంలో పేరు లేదు) మాట్లాడుతూ, "మా పరిశోధన ట్రిపుల్ నెగటివ్ రొమ్ము క్యాన్సర్ కణాల పెరుగుదలలో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్ కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టంగా చూపిస్తుంది. ఇది ఈ వ్యాధిని అర్థం చేసుకోవడానికి మరియు కొత్త చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడానికి సహాయపడుతుంది" అని అన్నారు.

ఈ ఆవిష్కరణ రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న వారికి మరియు ఇతర క్యాన్సర్ల విషయంలోనూ కొత్త ఆశలు కలిగిస్తోంది. ఆహార నియంత్రణ మరియు ఔషధాల రూపకల్పనలో ఈ పరిశోధన ఒక ముఖ్యమైన ముందడుగు కావచ్చు. ఒమేగా-6 అధికంగా ఉండే ఆహార పదార్థాలను తగ్గించడం లేదా ఎఫ్ఏబీపీ5 ప్రోటీన్‌ను లక్ష్యంగా చేసుకునే మందులను అభివృద్ధి చేయడం ద్వారా క్యాన్సర్ కణాల పెరుగుదలను నియంత్రించవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

మొత్తానికి, వంటనూనెల్లో సాధారణంగా ఉండే ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్ రొమ్ము క్యాన్సర్‌ను మరింత ప్రమాదకరంగా మార్చే అవకాశం ఉందని వెల్లడైన ఈ పరిశోధన, క్యాన్సర్ రంగంలో ఒక ముఖ్యమైన మలుపుగా చెప్పవచ్చు. భవిష్యత్తులో ఈ పరిశోధన ఫలితాలు కొత్త చికిత్సా విధానాలకు మరియు ఆహార మార్గదర్శకాలకు దారితీస్తాయని ఆశిద్దాం.

# ఇదేం వంటకం రా నాయినా... అక్కడ కూరల్లో మసాలాకు బదులు మట్టి వేస్తారట






ప్రస్తుత రోజుల్లో మసాలే లేనిదే ముద్ద దిగని వారు లోకంలో చాలా మంది ఉన్నారు. వెల్లుల్లి.. అల్లం... దాల్చిన చెక్క.. మసాలా దినుసులను దట్టంగా కూరకు పట్టిస్తే.. నా సామిరంగా ఆ రుచే వేరు..ఇక ఆ వీధిలోని వారందరూ పిన్ని... అత్త అని వరుసలు కలుపుతూ.. భోజనం వేళకు ఆ ఇంటికి వాలిపోతారు. కాని ఓ దీవిలో నివసించే ప్రజలు మసాలా దినుసులకు బదులు మట్టితో కూరలు చేస్తారట.. ఏమిటి మట్టితో కూరలు అని అనుకుంటున్నా.. ఇది నిజమండి.. అది కాస్త పర్యాటక ప్రదేశం కావడంతో టూరిస్టులు కూడా ఆ వంటకాలను లొట్టలేసుకుకొని లాగించేస్తారట.. కూరల్లో మట్టి విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. . . .

ఇండియన్ వంటకాల్లో మసాలకు ఉన్న స్థానం ప్రత్యేకం. నాన్ వెజ్ వంటలకు ఘాటైన మసాలా వేస్తే వాసన వీధి చివర వరకూ వెళ్లాల్సిందే. ఒక్క నాన్ వెజ్ ఏంటి.. వెజ్ కర్రీస్ లో కూడా మసాలాలు వేస్తే ఆ రుచే వేరు. చాలామంది మసాలు లేకుండా ఏ వంట వండరేమో కదా..వివిధ దేశాల ప్రజలు వారి వారి రుచికితగ్గట్లు మసాలను తమ వంటకాల్లో దట్టిస్తుంటారు. కాని ఓ దీవి ప్రజలు కూరల్లో మసాలాకు బదులు మట్టి వేసి వండుతారట.

ఆ దీవిలో ఆహార కొరత లేదు. ఏవి తినాలన్నా లభిస్తాయి. కానీ అక్కడి ప్రజలు మట్టిని తింటారు. అంటే... భోజనం బదులు మట్టిని తింటారని కాదు... వారు వండే వంటల్లో పోపులు, సుగంధ ద్రవ్యాల బదులు మట్టిని వాడుతారు. అదే వారికి ఎంతో టేస్టీగా ఉంటుంది. నిజానికి అది తినదగ్గ మట్టే. ఎందుకంటే... ఆ దీవిలో ఓ రంగుల పర్వతం ఉంది. చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. పర్వతాన్ని మొత్తం తినవచ్చు. ప్రపంచంలో తినదగ్గ పర్వతం అది ఒక్కటే. అదాని అసలు పేరు హొర్మూజ్ దీవి   ఇరాన్ పక్కన పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో... సముద్రంలో ఉంటుంది. ఇరాన్ తీరానికి 8 కిలోమీటర్ల దూరంలో కనిపిస్తుంది.


ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ఈ ఐలాండ్‌లోని పర్వతాలు వివిధ వర్ణాల్లో కనిపిస్తూ కనువిందు చేస్తాయి. అందుకే ఈ ప్రాంతాన్ని రెయిన్‌బో ఐలాండ్ అని కూడా అంటారు.. ఇక్కడి ఒక్కో రంగు పర్వతం ఒక్కో రుచిగల మట్టిని కలిగి ఉంటుందట. దీంతో స్థానిక ప్రజలు ఈ పర్వతాల మట్టిని మసాలా దినుసులు కలిపినట్టు కలిపేసి.. వంటల్లో వేస్తారు.. ఇక్కడి మట్టిలో ఐరన్‌తోపాటు 70 రకాల ఖనిజాలున్నాయట. దీంతో ఈ మట్టి మసాలాలు రుచికరంగా ఉండటమే కాదు.. ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని స్థానికులు అంటున్నారు.

ఈ ఐలాండ్‌లోని పర్వతాల్లో ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయని, అవే కాలక్రమంలో మట్టిలో కలిసిపోయాయని భౌగోళిక శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే, మట్టికి రుచి ఉండటం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఇక్కడి ప్రజలు ఆ రుచిని గుర్తించి వంటల్లో ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. ఈ రంగురంగుల పర్వతాలను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పర్యటకులు వస్తారు. వారు కూడా హర్మూజ్ ఐలాండ్ ప్రత్యేక వంటలను రుచి చూసి ఫిదా అవుతుంటారు. ఆ దీవికి పర్యాటకులు వెళ్తే రకరకాల వంటలు టేస్ట్ చూడవచ్చు. కచ్చితంగా అవి ప్రత్యేక రుచితోనే ఉంటాయి. ఎందుకంటే... ఆ తినదగ్గ పర్వత మట్టి  ప్రత్యేకత అది. మనం వంటల్లో సుగంధ ద్రవ్యాల్ని ఎలా చేర్చుతామో... వాళ్లు అలా... రకరకాల రంగుల మట్టిని వంటల్లో వేస్తారు. సువాసన, అదిరిపోయే రుచి వస్తుంది. ఆ రంగుల మట్టిలో కొన్ని రంగులు పుల్లగా ఉంటాయి... కొన్ని తియ్యగా ఉంటాయి. టూరిస్టులు వెళ్లినప్పుడు తాజా చేపల్ని పట్టి... వాటిని వండి... ఆ మట్టిని వేసి... సెర్వ్ చేస్తారు. అది పర్యాటకులకు బాగా నచ్చుతుంది. వాళ్లు తయారుచేసే ఓ రకమైన సాస్‌ని రెండు రోజులు ఎండలో ఉంచుతారు. తర్వాత దానితో సురాగ్ (  భోజనం వండుతారు. అది చాలా కలర్‌ఫుల్‌గా ఉంటుంది. ఇరాన్‌తోపాటూ... విదేశీ పర్యాటకులకు అది ఎంతో ఇష్టం.

ఆ పర్వతం విచిత్రంగా కనిపిస్తుంది. ఆ పర్వతంలో తెలుగు, ఎరుపు, గ్రీన్, బ్రౌన్, ఎల్లో, బీజ్, గోల్డ్ ఇలా చాలా రంగులుంటాయి. అది ఓకే గానీ మట్టిని తింటే ఏమీ కాదా అనే డౌట్ మనకు ఉండొచ్చు. భౌగోళికంగా చూస్తే... నిజానికి అది మట్టి కాదు. అవన్నీ రకరకాల ఖనిజాలు. అందులో ఉప్పు కూడా ఉంటుంది. అందువల్లే అవి కలిపిన ఆహారం ఆరోగ్యకరమైనదిగా తేల్చారు. 60 కోట్ల సంవత్సరాల కిందట... ఈ దీవి పూర్తిగా సముద్రంలో ఉండేది. 50వేల సంవత్సరాల కిందట భూకంపాల వల్ల ఇది సముద్రం నుంచి పైకి లేచింది. అక్కడి సముద్ర తీరాలు కూడా కాలుష్యం లేకుండా చూడచక్కగా ఉంటాయి. అక్కడికి వెళ్లిన వాళ్లు తమతో అక్కడి మట్టిని కొనుక్కొని తెచ్చుకోవచ్చు. ఇందుకోసం బాటిళ్లలో మట్టిని అమ్ముతారు.కూర్చొని తింటే కొండలైనా కరిగిపోతాయంటారే... అందుకు ఈ దీవే బెస్ట్ ఎగ్జాంపుల్. ఆ రంగుల పర్వతం క్రమక్రమంగా తరిగిపోతోంది. అందువల్ల ఈ దీవి ప్రత్యేకతను కాపాడేందుకు ఇరాన్ పర్యావరణ డిపార్ట్‌మెంట్ ప్రయత్నిస్తోంది. భవిష్యత్ తరాలకు కూడా ఇది ప్రత్యేకతను పంచేలా చర్యలు తీసుకుంటోంది.

# వ్యాయామంతో ప్రయోజనాలు పురుషుల కంటే మహిళలకే ఎక్కువట!

- అమెరికన్ కార్డియాలజీ జర్నల్ లో ఆసక్తికర అధ్యయనం
- వ్యాయామం వల్ల మహిళల్లో మరణ ముప్పు 24 శాతం తగ్గుతోందని వెల్లడి
- పురుషుల్లో అది 15 శాతమేనని వివరణ



ఆడ, మగ అని కాకుండా ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం తప్పనిసరి. దేహం ఆరోగ్యంగా, సాఫీగా తన జీవక్రియలను నిర్వర్తించడానికి, బలంగా తయారవడానికి వ్యాయామం తోడ్పడుతుంది. అయితే, జర్నల్ ఆఫ్ ద అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీలో ప్రచురితమైన ఓ కథనం ఆసక్తికర అంశాలను వెల్లడించింది. వ్యాయామం వల్ల పురుషుల కంటే మహిళలకే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతున్నాయని ఆ అధ్యయనం చెబుతోంది. ట్రెడ్ మిల్ పై వాకింగ్ చేయడం, స్పోర్ట్స్ లో పాల్గొనడం, రన్నింగ్ చేయడం వంటి ఎక్సర్ సైజులు పురుషులు, స్త్రీలు సమానంగా చేసినా... మహిళలకే అధిక లాభం కలుగుతోందంట. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మహిళల్లో అకాల మరణం ముప్పు 24 శాతం తగ్గుతుండగా... అంత సమయం పాటు వ్యాయామం చేసిన పురుషుల్లో అకాల మరణం ముప్పు 15 శాతం మాత్రమే తగ్గుతోందని అధ్యయనంలో పేర్కొన్నారు. నిత్యం వ్యాయామం చేసే మహిళల్లో గుండెపోటు, పక్షవాతం సమస్యలతో మరణించే ముప్పు 34 శాతం తగ్గుతుండగా, నిత్యం వ్యాయామం చేసే పురుషుల్లో ఇది కేవలం 14 శాతం మాత్రమేనని పరిశోధకులు వివరించారు.

మహిళలు వారానికి 140 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే అకాల మరణాల నుంచి 18 శాతం ముప్పు తప్పించుకుంటుండగా, అదే స్థాయిలో ముప్పు తప్పించుకోవడానికి పురుషులు 300 నిమిషాల పాటు, అంతకంటే ఎక్కువ సమయం పాటు వ్యాయామం చేయాల్సి వస్తుందట. ఎక్సర్ సైజుల్లో రకాలు, వ్యాయామ వేగం, వ్యాయామ సమయం... ఇలా అన్ని విధాలుగా చూసినా మహిళలకే అత్యధిక లాభం కలుగుతున్న నేపథ్యంలో... మహిళలు ఏ కొంచెం తీరిక దొరికినా వాకింగ్ చేయడమో, ఇంట్లోనే ఉండి తోట పని చేసుకోవడమో చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ సమయంలోనే మహిళలు ఎక్కువ ప్రయోజనం పొందే వీలుండడంతో మహిళలు వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారు.

## అలియా భట్ నెయిల్స్ ఫ్లేపుల్ ఫ్యాషన్ గేమ్



# హిట్ ఇచ్చినా డైరెక్టర్ ని నమ్మని నాగార్జున..?



నా సామిరంగ సినిమా తర్వాత కింగ్ నాగార్జున నెక్స్ట్ సినిమా అనౌన్స్ చేయలేదు. ధనుష్ తో కుబేర సినిమాలో ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నా కూడా అది ఆయన సినిమా కిందకు వచ్చే ఛాన్స్ లేదు. మరోపక్క కోలీవుడ్ లో సూపర్ స్టార్ రజినీకాంత్ కూలీలో కూడా నటిస్తున్నాడు నాగార్జున. అంతా బాగుంది కానీ నాగార్జున నెక్స్ట్ సినిమా ఎప్పుడు అంటూ అక్కినేని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. నా సామిరంగ సినిమాతో సక్సెస్ అందుకున్న నాగార్జున ఇక మీదట ప్రతి సంక్రాంతికి ఒక సినిమాతో వస్తాయని ఫ్యాన్స్ కి చెప్పాడు. కానీ ఈ సంక్రాంతి మిస్ అయ్యాడు. నెక్స్ట్ సంక్రాంతికి అయినా వస్తాడా లేడా అన్న క్లారిటీ లేదు. నా సామిరంగ తర్వాత ఇంతవరకు ఏ కథను ఓకే చేయలేదు. ఐతే ఆ సినిమా డైరెక్టర్ విజయ్ బిన్ని మరో కథ చెప్పినా నాగ్ సార్ సాటిస్ఫై అవ్వలేదని టాక్. విజయ్ బిన్ని నా సామిరంగ కన్నా ముందే తన సొంత కథతోనే నాగార్జునతో సినిమా చేయాలని అనుకున్నారు. కానీ నా సామిరంగ కథ చేతిలో పెట్టి ఇది తీసి చూపించమని చెప్పగానే అతను అదే చేశాడు. ఐతే హిట్ ఇచ్చాడు కాబట్టి ఈసారి అతని సొంత కథతో సినిమా చేయాలని అనుకోగా అది మాత్రం ఇప్పుడు అప్పుడు అంటూ లేట్ చేస్తున్నారట.త్వరలోనే 100 సినిమా చేయబోతున్న నాగార్జున తన సినిమాల కథల విషయంలో చాలా జాగ్రత్త వహిస్తున్నారు. విజయ్ బిన్ని కథ నచ్చినా స్క్రీన్ ప్లే విషయంలో కాస్త అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తుంది. మరి నాగార్జున నెక్స్ట్ సినిమా డైరెక్టర్ ఎవరు.. ఆ సినిమా ఎలాంటి కథతో వస్తుందో తెలియాల్సి ఉంది.నాగార్జున నెక్స్ట్ సినిమా కోసం అక్కినేని ఫ్యాన్స్ అంతా కూడా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. కథల విషయంలో నాగార్జున ఫోకస్ తో ఉన్నారని టాక్. మరి నెక్స్ట్ సినిమా భారీ టార్గెట్ పెట్టుకున్న మన కింగ్ ఎలాంటి కథను పిక్ చేసుకుంటారన్నది చూడాలి. హిట్ ఇచ్చినా కూడా డైరెక్టర్ ని నమ్మకపోతే ఎలా అనుకుంటూ కొందరు అనుకుంటుంటే మరికొందరు మాత్రం ఈసారి నాగార్జున ప్లాన్ ఒక రేంజ్ లో ఉందని చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా ఈ వెయిటింగ్ ఫ్యాన్స్ కి డబుల్ అంచనాలు ఏర్పరచేలా చేస్తున్నా కూడా మరీ లేట్ అయితే కష్టమే అని అనుకుంటున్న వారు ఉన్నారు.

## చిత్రాంగద సింగ్ గులాబీ రంగులో చూడముచ్చట గా ఉంది



# చరణ్ కోసం రంగంలోకి సుక్కూ



%===% లాంటి పాన్ ఇండియా సెన్సేషన తర్వాత మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ తన గేమ్‌ని మరో స్థాయికి తీసుకెళ్లాలని ప్రయత్నించాడు. కానీ శంకర్ తో %-%గేమ్ ఛేంజర్%-% బిగ్ బ్రేక్ వేసింది. ఈ సినిమాతో చరణ్ ఊహించని డిజాస్టర్‌ని ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం దీనిని సరి చేసేందుకు సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబుతో %-%పెద్ది%-% లాంటి స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని కూడా పాన్ ఇండియా మార్కెట్లో విడుదల చేయాలనేది ప్లాన్. పెద్ది తర్వాత నెక్స్ట్ ఏంటి? అంటే.. దానికి కూడా చరణ్ వద్ద సమాధానం ఉంది. తదుపరి పుష్ప ఫ్రాంఛైజీతో సంచలనాలు సృష్టించిన సుకుమార్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా చిత్రంలో నటించేందుకు చరణ్ సిద్ధంగా ఉన్నాడు. దీనికోసం సుకుమార్ రైటింగ్స్ టీమ్ ఇప్పటికే సన్నాహకాల్లో ఉందని సమాచారం. సుకుమార్ ప్రస్తుతం విరామంలో ఉన్నాడు. పుష్ప, పుష్ప 2 చిత్రాల సుదీర్ఘ షెడ్యూళ్లతో ఫుల్ స్ట్రెయిన్ అయిన తర్వాత కొంతకాలంగా మైండ్ ని రిఫ్రెష్ చేస్తున్నాడు. తన మైండ్ లో ఆలోచనలకు అతడు గ్యాప్ ఇచ్చాడు. సుకుమార్ మరో నెల రోజుల పాటు ఇదే స్థితిలో విశ్రాంతి తీసుకుంటాడు. ప్రాజెక్ట్ లోకి దిగే ముందు ఈ విరామంలో అతడు పూర్తిగా రీఛార్జ్ అవుతాడు. జూన్ 2025 నుండి సుకుమార్ రైటింగ్స్ రచనా బృందం బరిలో దిగుతుంది. అప్పటి నుంచి సుక్కూ పూర్తిగా చరణ్ ప్రాజెక్ట్ కోసం అంకితమవుతాడని గుసగుస వినిపిస్తోంది. రామ్ చరణ్‌కి పాన్ ఇండియన్ హిట్ ఇవ్వడమే ధ్యేయంగా సుకుమార్ పని చేస్తాడని తెలుస్తోంది. సుకుమార్- చరణ్ కాంబినేషన్ అనగానే తొలుత %-%రంగస్థలం%-% గుర్తుకు వస్తుంది. ఆ సినిమా కమర్షియల్ గా బ్లాక్ బస్టర్ సాధించడమే గాక, జాతీయ అవార్డు కూడా అందించింది. నటుడిగా చరణ్ కి కొత్త ఇమేజ్ ని ఇచ్చిన సినిమా ఇది. అందుకే ఈ జోడీ మరోసారి ఎలాంటి మ్యాజిక్ సృష్టిస్తుందో చూడాలనే ఆసక్తి అందరిలో ఉంది.